విశాలాంధ్ర

ప్రకాశం

బాపట్ల

శనివారం 08 మార్చి 2025 8 పేజీలు



నేడు సీఎం జిల్లా పర్యటన

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురంలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు సీఎం పర్యటనకు ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు చేస్తున్నారు. ఏర్పాట్లను మంత్రులతో పాటు కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ముఖ్యమంత్రి జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశాల్లో పాల్గొననున్నారు.

2లో

– విశాలాంధ్ర బ్యూరో, ఒంగోలు :

- జిల్లా సమస్యలపై దృష్టి సారించేనా..?
- అసంతృప్తిగా 'వెలిగొండ' ప్రాజెక్టు
- నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం
- మెడికల్ కాలేజీ, దొనకొండ కారిడార్, నిమ్జ్ ప్రాజెక్టులకు మోక్షం లభించేనా..

విశాలాంధ్ర epaper.visalaandhra.com శనివారం 08 । మార్చి । 2025

నేడు సీఎం జిల్లా పర్యటన

- జిల్లా సమస్యలపై దృష్టి సారించేనా..?
- అసంతృప్తిగా 'వెలిగొండ' ప్రాజెక్టు
- నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం
- మెడికల్ కాలేజీ, దొనకొండ కారిడార్, నిమ్జ్ వంటి ప్రాజెక్టులకు మోక్షం లభించేనా..
- సీఎం పర్యటనతో భారీ బందోబస్తు
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురంలో పర్యటించనున్నారు. ఇందుకు సంబంధించి జిల్లా అధికార యంత్రాంగంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వం సిద్ధం చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్టమైన గట్టి బందోబస్తును నిర్వహించారు. ఏర్పాట్లను మంత్రులతో పాటు కలెక్టర్, ఎస్పి పరిశీలించారు. ఉదయం తాడేపల్లిలో 10 గంటలకు బయలుదేరనున్న ముఖ్యమంత్రి జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకున్నారు. దీంతో ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం చేశారు. ఎన్నికల ప్రచారంలో ప్రకాశం జిల్లాకు ఇచ్చిన అనేక సమస్యలపై స్పష్టత లేదు. ప్రకాశం జిల్లా జీవనాడి పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం అసంతృప్తిగా ఉంది. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రాజెక్టు పూర్తి కాకుండానే ప్రజలను మభ్య పెట్టేందుకు పూర్తయినట్లు



ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అయితే ప్రాజెక్టు పూర్తికావాలంటే కనీసం 4 వేల కోట్లు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది. ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రాజెక్టు నిర్మాణానికి కేవలం 359 కోట్లు మాత్రమే కేటాయించడం పట్ల ఆ ప్రాంత ప్రజలు వామపక్ష పార్టీల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లాను ఇస్తామని హామీ ఇచ్చారు. దాని గురించి ముఖ్యమంత్రి ఈ పర్యటనలోనైనా స్పష్టత ఇవ్వాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. మార్కాపురంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయాయి. ఆ ప్రాంతంలో మెడికల్ కాలేజీ పూర్తయితే ఆ ప్రాంత ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది. దాని నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు కేటాయించాలని కోరుకుంటున్నారు. మరోపక్క దొనకొండ కారిడార్, నిమ్జ్‌తో పాటు గుండ్లకమ్మ, పాలేరు, సంగమేశ్వరం వంటి ప్రాజెక్టులకు సంబంధించి అనేక పనులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటికి కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయింపు నామమాత్రంగానే జరిగాయి. వెనుకబడిన ప్రకాశం జిల్లాలో తాగునీటి సమస్య పట్టి పీడిస్తుంది. ఫ్లోరైడ్ సమస్య తీవ్రంగా ఈ పరిష్కారం జరగాలంటే వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే తప్ప ఆ ప్రాంతంలో వ్యవసాయానికి సాగునీరు, త్రాగేందుకు త్రాగునీరు సమస్య పరిష్కారం అవుతుంది. తద్వారా వెనుకబడిన పశ్చిమ ప్రకాశం అభివృద్ధికి తోడ్పాటు అవుతుంది. అనేక సమస్యలు ప్రకాశం జిల్లాలో తిష్టవేసి ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్నాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లాలో కార్యక్రమం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆ ప్రాంత వాసుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగుమం అవుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎలాంటి హామీలు ఇస్తారనే దానిపై జిల్లా ప్రజలు రాజకీయ నేతలు, వామపక్ష పార్టీల నేతలు ఎదురు చూస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్‌పి గత రెండు రోజులుగా ఏర్పాట్లు చేపట్టారు. జిల్లాకు చెందిన మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో పాటు జిల్లాలోని తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు, ఇతర ముఖ్య నేతలు సభా ఏర్పాట్లను పరిశీలించారు.

పార్టీ నేతలతో భేటీ కానున్న సీఎం :

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలతో ముఖా ముఖిగా మాట్లాడేందుకు సమయం కేటాయించిన ముఖ్యమంత్రి తదనంతరం పార్టీ శ్రేణులతో ప్రత్యేకంగా బేటీ కానున్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులతో పాటు పార్టీలోని ఆయా మండలాలకు చెందిన ముఖ్యనేతలతో చంద్రబాబు నాయుడు ముఖాముఖిగా మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకోనున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికార కార్యక్రమాలు అనంతరం పార్టీ శ్రేణులతో చంద్రబాబు నాయుడు ప్రత్యేక బేటీ ఏర్పాటు చేయడం కూడా జరుగుతుంది. పార్టీ నేతలు కూడా మార్కాపురంలోని మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు, ప్రాజెక్టునిర్మాణానికి అవసరమైన నిధులుతో పాటు త్రాగునీరు, ఫ్లోరైడ్ సమస్య, ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యల పరిష్కారంపై విద్య, వైద్య సదుపాయాల ఏర్పాటుపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తుంది.

ఎంపీ మాగుంటను పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఇటీవలన బైపాస్ సర్జరీ చేయించుకొని చెన్నైలోని ఎంపీ స్వగృహములో విశ్రాంతి తీసుకుంటుండగా శుక్రవారం సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్‌కుమార్ వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే విజయ్‌కుమార్ వెంట మాజీ ఎంపీపీ అప్పల కుమార్ స్వామి, టిడిపి నాయకులు పిఎస్‌ఆర్ తదితరులు మాగుంటని కలిసి ఆరోగ్యం విషయం వాకబు చేశారు.

ఒకటవ పొగాకు వేలం కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ఒంగోలు ఒకటవ పొగాకు వేలం కేంద్రం నందు పొగాకు కొనుగోలు ఈనెల 10వ తేదీన కేంద్రం పొగాకు బోర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు ప్రారంభిస్తారని ఒంగోలు ఒకటవ పొగాకు వేలం కేంద్రం నిర్వహణ అధికారి ఎం.రవికాంత్ శుక్రవారం తెలిపారు. పొగాకు బోర్డ్ ఒంగోలు రీజనల్ మేనేజర్ ఎం లక్ష్మణరావు తదితరులు ఈ కార్యక్రమానికి విచ్చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. అనంతరం రైతుల ఉద్దేశించి వారు ప్రసంగించనున్నట్టు వేలం నిర్వహణ అధికారి రవికాంత్ తెలిపారు. ఈ ఏడాది 19.5 మిలియన్ కేజీల పొగాకును వేలం కేంద్రం పరిధిలో రైతులు ఉత్పత్తి చేసినట్టు ఆయన పేర్కొన్నారు. 11.8 మిలియన్ కేజీల పొగాకు బోర్డు అనుమతించినట్టు ఆయన తెలిపారు. 10802 హెక్టార్‌లలో రైతులు పొగాకును సాగు చేశారు. 6943 హెక్టార్లలో పొగాకు సాగుకు బోర్డు అనుమతి ఇచ్చినది. 2811 పొగాకు బార్న్‌లకు బోర్డు అనుమతి ఇచ్చినది. అయితే ఈ ఏడాది రైతులకు కూలి రేట్లు, బార్న్‌ల కౌలు బాగా పెరిగిపోయినది.

మధ్యప్రదేశ్‌లో కనిగిరి వాసి మృతి

విశాలాంధ్ర - కనిగిరి: మండలంలోని చాకిరాల గ్రామానికి చెందిన కళ్ళు రాఘవరెడ్డి కుమారుడు రుచేందర్ రెడ్డి మధ్యప్రదేశ్ రాష్ట్రం గోలేరులో గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. మృతుడు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గోలేరు జిల్లాలో అగ్రికల్చర్ యూనివర్సిటీలో విద్యను అభ్యసిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చదువుకోడానికని సుదూర ప్రాంతానికి వెళ్లి ప్రమాదవశాత్తు రుచేందర్ రెడ్డి మరణించడంతో బంధువులు కుటుంబ సభ్యుల రోదనలతో చాకిరాల గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

వృత్తి శిక్షణ కోర్సును సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని ఎండ్లూరు డొంక వద్ద గల మహిళా ప్రాంగణం నందు ఈనెల 10వ తేదీ నుండి బ్యూటీ షియన్, జనరల్ డ్యూటీ నర్స్ కోర్సులకు శిక్షణా తరగతులు జరగనున్నట్టు మహిళా ప్రాంగణ జిల్లా మేనేజర్ వై.అంజమ్మ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. మరిన్ని వివరాలు కొరకు ఈ మొబైల్ నెంబర్ 8333921346 ను సంప్రదించాలని ఆమె కోరారు.

సీఎం పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రత

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8వ తేదీన మార్కాపురం విచ్చేయుచున్న సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ.ఆర్ దామోదర్, ఎస్ఎస్‌జి ఆఫీసర్స్ కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. దీనిలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి హెలికాప్టరు దిగేందుకు హెలిప్యాడ్ ప్రాంతాన్ని, అక్కడ జరుగుతున్న భద్రత ఏర్పాట్లు పరిశీలించి మిగిలిన ఏర్పాటులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సిఎం కాన్వాయ్‌కి సంబంధించిన రూట్ ను పరిశీలించారు. హెలిప్యాడ్ ప్రదేశం, సభా వేదిక, కార్యకర్తల సమావేశం ప్రదేశాన్ని మరియు చుట్టూ ఉన్న ప్రాంతాన్ని, మహిళలు లోపలకి వచ్చే/పోయే మార్గములు, వివిఐపీ, వీఐపీ వాహనాల పార్కింగ్ స్థలములు వద్ద బందోబస్తు మరియు భద్రత ఏర్పాటులను సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది. మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలు హాజరవుతున్నందున గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, అధికారులు, ముఖ్య నాయకుల వాహనాలకు మరియు ఇతరుల వాహనాలకు పార్కింగు స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. వెంట జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, సబ్ కలెక్టర్ బి.వెంకట త్రివినాగ్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు, ఎస్ఎస్‌జి అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ఎస్‌జీ డిఎస్పీ పోతురాజు, మార్కాపురం డిఎస్పీ డాక్టర్ యు.నాగరాజు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, స్ బి ఇన్స్పెక్టర్ కెవి.రాఘవేంద్ర, మార్కాపురం సీఐ పి.సుబ్బారావు, సీఐ పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్త్

ఎస్పీ ఏ.ఆర్ దామోదర్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8వ తేదీన మార్కాపురం విచ్చేయుచున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ బందోబస్తు విధులలో పాల్గొనబోయే పోలీసు అధికారులు, సిబ్బందితో శుక్రవారం మార్కాపురంలోని సౌజన్య కల్యాణ మండపంలో బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించి బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసింత వరకు బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ బందోబస్తును గూర్చి మాట్లాడుతూ బందోబస్తు విధులలో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన స్థలానికి, నిర్దేశించిన సమయానికి విధులకు హాజరయ్యి ఉండాలని, హెలిప్యాడ్, సభా ప్రాంగణం, కార్యకర్తల సమావేశం ప్రాంతం వరకు ఉన్న పాయింట్లో ఉండే అధికారులు, సిబ్బంది కాన్వాయ్ వచ్చే సమయంలో ఎంతో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, విధులు నిర్వహించే సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని, బయట నుండి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాలలోనే పార్కింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశించారు. రూటు బందోబస్తు విధులలో ఉన్న సిబ్బంది ఏదైనా సమస్య ఏర్పడినట్లయితే వెంటనే సంబంధిత ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు.

వెలిగొండ ప్రాజెక్ట్‌పై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి

- మార్కాపురం జిల్లా, మెడికల్ కాలేజీపై జిల్లా అభివృద్ధిపై స్పష్టత ఇవ్వాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్. నారాయణ డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : ముఖ్య మంత్రి జిల్లాలోని మార్కాపురం పర్యటన సందర్భంగా జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజల జీవనాడి పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో అవసరమైన నిధులు కేటాయించని నేపథ్యంలో 'వెలిగొండ'పై స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ డిమాండ్ చేశారు. తక్కువ ఖర్చుతో ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని కరువు పీడిత ప్రాంతాల అభివృద్ధికి ప్రజలు అన్నివిధాల ప్రయోజనం చేర్చే వెలిగొండ ప్రాజెక్ట్ ను పూర్తిచేయడం ప్రభుత్వ బాధ్యత అని నారాయణ తెలిపారు. కాని ముఖ్యమంత్రి పర్యటన వివరాలలో వెలిగొండ సందర్శన లేదు. కాని జిల్లా మంత్రి డోలా బాలవీరాంజనేయులు తన ప్రకటనలో వెలిగొండ టన్నల్‌ను ముఖ్యమంత్రి గారు సందర్శిస్తారు అని ప్రకటించారు. ఇది జిల్లా ప్రజలను తప్పుదోవ పట్టించడమే. తక్షణం ముఖ్యమంత్రి షెడ్యూల్ లో మార్పు చేసి వెలిగొండ సందర్శన తప్పకుండ ఉండాలని ప్రకాశం జిల్లా ప్రజలు రైతుల పక్షాన సిపిఐ ప్రకాశం జిల్లా సమితి డిమాండ్ చేసింది.అలాగే ఎన్నికలకు ముందు ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలు మార్కాపురం జిల్లా ఏర్పాటు పైన, మార్కాపురం మెడికల్ కాలేజీపైన, జిల్లా అభివృద్ధి పైన స్పష్టత ఇవ్వాలని నారాయణ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు.జిల్లా లోని దొనకొండ నిమ్జ్,నడికుడి, శ్రీకాళహస్తి రైల్వే లైన్, ఒంగోలు ఎయిర్పోర్ట్, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ అభివృద్ధిపై కూడా స్పష్టత ఇవ్వాలని,జిల్లాలోని ఒంగోలు కార్పొరేషన్, మార్కాపురం మున్సిపాలిటీ, కనిగిరి, గిద్దలూరు, పొదిలి, దర్శి,చీమకుర్తి నగర పంచాయతీ లకు మంచినీటి పథకాలు మంజూరైనప్పటికీ అతి తక్కువ నిధులు కేటాయించడటం దారుణమని అన్నారు.ఆక్వా కల్చర్ హబ్, సి. యస్. పురం మండలం లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, పామూరు మండలం దూబగుంట లో ట్రిబుల్ ఐటీ కళాశాల ఎప్పుడు నిర్మిస్తారనేది స్పష్టం చేయాలని అన్నారు.పాలేటిపల్లి రిజర్వాయర్ కు రూ.7కోట్లు అవసరం రూ.10 లక్షలు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రాజెక్టులపై చిన్న చూపు చూడటాన్ని అయన తప్పుబట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో జిల్లా అభివృద్ధిపై ప్రజలకు స్పష్టతన ఇవ్వాలని డిమాండ్ చేశారు.అందుకు జిల్లా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

'శక్తిసదన్'లో మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకుని ఒంగోలులోని మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సభలో సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి తేళ్ళ అరుణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మహిళా దినోత్స వాన్ని ఒకరోజు ముందుగానే తాము జరుపుతుంటామని, ఈ సంవత్సరం ప్రత్యేకంగా ఈ శక్తిసదన్ సంస్థలో ఆశ్రయం పొందుతున్న మహిళలు,వారి చిన్నారులకు వివిధ రకాలైన పోటీలను నిర్వహించి బహుమతులను అందిస్తున్నా మని అన్నారు. సభకు ముఖ్య అతిథులుగా నగరంలోని ప్రముఖ వైద్యురాలు శ్రీమతి చాపల శాంతకుమారి, బొమ్మరిల్లు రాజ్యలక్ష్మి, ఏపి శాట్స్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎమ్ ప్రత్యూష పాల్గొనగా ప్రముఖ కవయిత్రి శ్రీమతి సింహాద్రి జ్యోతిర్మయి సభాసమన్వయం చేశారు.అన్నిరంగాల్లోనూ వేగంగా పురోభివృద్ధి సాధిస్తున్న మహిళలదే రేపటి భవిష్యత్తు అని,మహిళలు తమకుతాముగా స్వయం అభివృద్ధి సాధిస్తూ పురోగమించాలన్నారు.

వీఆర్ఏ పాపారావు మృతి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని మునగపాడు గ్రామ రెవెన్యూ సహాయకుడిగా పనిచేస్తున్న ఉప్పలపాటి పాపారావు 68 గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. పాపారావు మరణ వార్త తెలుసుకున్న తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పాపారావు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మట్టిఖర్చులు నిమిత్తం పాపా రావు కుటుంబ సభ్యులకు 10000 రూపా యలు నగదును అందజేశారు.

కుట్టు మిషన్ల పంపిణీలో కుల వివక్షేనా..

- ఎస్సీ ఎస్టీ మహిళలను మరిచి మహిళా దినోత్సవమా?
- దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు

విశాలాంధ్ర-ఒంగోలు : మహిళా దినోత్సవం రోజు లక్ష మంది మహిళలకు టైలరింగ్ పనిలో శిక్షణను ప్రారంభిస్తున్న కూటమి ప్రభుత్వం, ఎస్సీ ఎస్టీ మహిళలకు శిక్షణలో అవకాశం కల్పించక పోవడం కుల వివక్షేనని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, స్వయం ఉపాధి కోసం రాష్ట్రంలో లక్షమంది బిసి, ఈడబ్ల్యూఎస్, కాపు మహిళలకు 255 కోట్ల రూపాయలతో ప్రభుత్వం శిక్షణ ఇస్తుందన్నారు. శిక్షణ అనంతరం బిసి, ఈడబ్ల్యూఎస్, కాపు మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను కూడా ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో జగన్ ప్రభుత్వం సంక్షేమానికి పాతర వేసిందని, తాము అధికారంలోకి వస్తే ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తామని టిడిపి బిజెపి జనసేన పార్టీలు ఉమ్మడి మేనిఫెస్టోలో ప్రకటించా యన్నారు. అన్ని కులాల ప్రజలు ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారం చేపట్టాక ఎస్సీ ఎస్టీలను నిర్లక్ష్యం చేయటం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వ పనితీరుని ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో స్పందిస్తారన్నారు.

మహిళలు ప్రభుత్వ హక్కులను కాపాడుకోవాలి

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని ముండ్లమూరివారిపాలెం, చెరుకూరు సచివాలయం పరిధిలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని హక్కులను కాపాడుకోవాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని కొంతమంది మహిళలు తమ హక్కులను కాలరాసుకుంటున్నారని మహిళలు భయపడకుండా ముందంజలో ఉండాలని, అలాగే సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న, అమాయకత్వం పేదరికం అవగాహన లోపంతో గ్రామీణులు అబార్షన్ చేయించుకుంటున్నారు. అన్నీ తెలిసిన కొందరు వైద్యులే ధనార్జన ధ్యేయంగా అబార్షన్లు చేస్తుండటంతో ఆడపిల్లలు ప్రపంచాన్ని చూడకుండానే కన్నుమూస్తున్నారు. ఈ భ్రూణహత్యలను ఆరోగ్య సిబ్బంది పరోక్షంగా సహకరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఆడపిల్లలను ఈ లోకాన్ని చూడనిద్దామని ఆయన అన్నారు. అనంతరం మారథాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు, ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు, 2కే రన్, మ్యూజికల్ చైర్స్, వివిధ స్పోర్ట్స్ ఆక్టివిటీ నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పిడి శ్రీదేవి, రజిని,బాలసుధ, నిరీష, మస్తానమ్మ, సురేష్, జ్యోతి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లాపై చిన్న చూపు ఎందుకు?

పోతుల ప్రభాకర్

విశాలాంధ్ర - కనిగిరి: స్థానిక దర్శి చెంచయ్య భవనం నందు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల ప్రభాకర్ శు క్రవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వెనుకబడిన ప్రాంతమైన ప్రకాశం జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన మండిపడ్డారు. వెలిగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు రూపాయలు నిధులు కేటాయించాలని గతంలో ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. కానీ బడ్జెట్లో 390 కోట్లు మాత్రమే కేటాయించారని 4 వెల కోట్ల రూపాయల అవసరం ఉన్న ప్రాజెక్టుకి 390 కోట్లు ఏ విధంగా సరిపోతాయన్నారు. రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం పర్యటనలో దొనకొండ,నింజ్ వంటి పారిశ్రామిక క్యారిడార్స్, అలాగే పామూరులో ట్రిబుల్ ఐటీ నిర్మాణాలపై స్పష్టమైన ప్రకటన చేయాలని బడ్జెట్లో వీటికి తగినన్ని నిధులు కేటాయించే విధంగా జిల్లా ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, అలాగే జిల్లా ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి మార్కాపురం వేదికగా స్పష్టమైన ప్రకటన ఇచ్చేలాగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొనడం జరిగింది.

పరీక్ష సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర - సిఎస్‌పురం : విశాలాంధ్ర-సిఎస్పురం : జడ్పీహెచ్ఎస్ స్కూల్ పూర్వ విద్యార్థి రిటైర్ ప్రధానోపాధ్యాయులు తాతపూడి ఇజ్రాయిల్ ప్రతాప్ సహకారంతో సిఎస్పురం టెన్త్ క్లాస్ విద్యార్థులకు 85 మందికి ప్యాడు పెన్ను స్కేలు పెన్సిల్ రబ్బరు శుక్రవారం పాఠశాల వద్ద విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాత టిఐ ప్రతాప్ కుమార్ ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు జి లక్ష్మణరావు ఉపాధ్యాయులు జి వేమ నారాయణ బి చిన్న నారాయణ జె పోతురాజు బి.శ్రీనివాసులు ఎన్ గంగాధర్ జి నారాయణ ఉపాధ్యాయురాలు ఎం సంధ్యారాణి పాల్గొన్నారు.

నేటి సీఎం పర్యటన విజయవంతం చేయాలి

టీడీపీ నేత బాబురావు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : నియోజకవర్గ కేంద్రమైన మార్కాపురంలో నేడు అనగా 8వ తేదీ శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మార్కాపురంకు విచ్చేయుచున్న, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని, కొనకనమిట్ల మండలం టిడిపి అధ్యక్షుడు మూరబోయిన బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని బూత్ ఇన్చార్జీలు క్లస్టర్ ఇంచార్జీలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి సీఎం సభను విజయవంతం చేయాలని బాబురావు కోరారు.

స్థలం వివాదంలో రెండు కుటుంబాల ఘర్షణ

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : ఒక సెంటు సెంటున్నర స్థలం వివాదంలో ఇరువురు కుటుంబాల మధ్య ఘర్షణ చోటుచేసుకున్న సంఘటన మండలంలోని బొమ్మలాపురం గ్రామంలో శుక్రవారం ఉదయం జరిగింది. పోలీసుల సమాచారం మేరకు దోర్నాల మండలంలోని బొమ్మలాపురం తూర్పుపల్లెలో భూ వివాదం నేపథ్యంలో తూర్పుపల్లె ప్రాంతంలో ఒకే కుటుంబానికి చెందిన దూదేకుల నాగూర్ వలి,మరియు దూదేకుల నూరజాన్ భీ చలిమంట వద్ద చలి కాపుకుంటుండగా, అదే సమయంలో దూదేకుల కాసిం వలి వారిపై పెట్రోల్ పోసి తగలబెట్టారు. దీంతో గాయపడ్డ ఇద్దరిని ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అందులో గాయపడ్డ కి తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉంది. దోర్నాల ఎస్ఐ వి.మహేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు: మండల ప్రజలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హెచ్ఎంపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి మండల మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీపీ గాయం సావిత్రి మాట్లాడుతూ మహిళలను తక్కువ చేసి చూడకూడదని మహిళా శక్తి దేశానికి ఎంతో అవసరమని స్త్రీలను గౌరవించాలని సమాజంలో స్త్రీల పట్ల జరుగుతున్న అరాచకాలను అత్యాచారాలను వరకట్న సమస్యలను నిర్మూలించాలని ఆడవారిని అన్ని రంగాల్లో ఎదిగేటట్లు సహకరించి ప్రతి పౌరుడు స్త్రీలకు మార్గదర్శంగా ఉండాలని వారి జీవితంలో ఎప్పుడు వెలుగుని నింపాలని ఎంపీపీ గాయం సావిత్రి తెలిపారు.

'పేస్' విద్యార్థులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాల నందు ఎం.బి.ఏ విద్యార్థులకు సెక్యూరిటీస్ మార్కెట్ యొక్క ప్రాథమిక అంశములపైన అవగాహన సదస్సును డాక్టర్ కే.రాజేంద్ర ప్రసాద్ చేత నిర్వహించటం జరిగినది ఈ అవగాహన సదస్సుకు ఎం.బి.ఎ. ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు హాజరు అయినారు. ఈ సదస్సులో డా. కె. రాజేంద్ర ప్రసాద్ విద్యార్థులకు సెక్యూరిటీ మార్కెట్ యొక్క ఉపయోగాలు, మార్కెట్ నందు తెసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసారు. కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండింగ్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ పలు సూచనలు చేశారు.

వైసీపీ మండల కన్వీనర్‌గా కాకర్ల కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-దొనకొండ: వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్‌గా కాకర్ల కృష్ణారెడ్డి నూతనంగా నియమిస్తున్నట్లు ఆ పార్టీ కార్యాలయం నుండి ఉత్తర్వులు ఇచ్చింది. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డా.బూచేపల్లి శివప్రసాదరెడ్డి సహకారంతో తమకు ఈ బాధ్యతలు అప్పజెప్పారని, మండల నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానంటూ తెలిపారు. పార్టీ శ్రేణులు ఆయనను శుక్రవారం కలిసి పూలమాలలు, శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో జిల్లా యాక్టివ్ సెక్రెటరీ బత్తుల వెంకట సుబ్బయ్య, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు కాలూరి రమణయ్య, తాళ్లూరి నగేష్, వల్లపునేని వీరాచారి, డి.ఇస్మాయేల్, వై.బాలక్రిష్ణ, ముడమంచు చిన్నముసలయ్య, పులిమి శివ, కె.ప్రసాద్, సిహెచ్ నాగార్జున, హుసేనయ్య, విజయ్ తదితరులున్నారు.

వివాహ వేడుకల్లో బైరెడ్డి, దారపనేని

విశాలాంధ్ర-పామూరు రూరల్ : సివస్ పురం మండలం టీడీపీ నాయకులు, ప్రముఖ రియల్టర్ శ్రీరామ్ శ్రీనివాసులు, రత్నకుమారి దంపతుల కుమార్తె సుస్మిత, నెల్లూరు జిల్లా కందుకూరు గ్రామానికి చెందిన శ్రీశెట్టి వెంకట కృష్ణారావు, సునీతల కుమారుడు వెంకట సాయి సుధీర్‌ల వివాహ వేడుకలు గురువారం రాత్రి స్థానిక పువ్వాడి రాధాకృష్ణ కళ్యాణ మండపము నందు వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డిలు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో శ్రీరామ్ వెంకట్రావు, శ్రీమతి ప్రమీల దంపతులు, కనిగిరి బిజెపి నియోజకవర్గ ఇన్ చార్జ్ కొండిశెట్టి వెంకటరమణయ్య, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, అల్లు శ్రీనివాసులు దంపతులు, ఆకుల మోహన్, ఆకుపాటి వెంకటేష్, షేక్ షంషూర్, బండ్ల నారాయణ, పోక నాయుడు బాబు, మట్టే రాహుల్ యాదవ్, యరశింగు రాయుడు తదితరులు ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

వైఎస్ఆర్ విగ్రహానికి టీడీపీ జెండాలు కడతారా?

- అవమానిస్తే చూస్తూ ఊరుకోము
- ఘటనకు పాల్పడినివారిపై చర్యలు తీసుకోవాలి
- లేకుంటే ఇలాంటివే పునరావృతం
- మీడియా సమావేశంలో హెచ్చరించిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర- ఒంగోలు : మహనేత, ఆరోగ్యశ్రీ ప్రధాత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు అవమానం చేస్తే చూస్తూ ఊరుకోమని వైసీపీ ఒంగోలు పార్లమెంటు ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి టిడిపి శ్రేణులపై ధ్వజమెత్తారు. ఒంగోలులోని వైసీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చెవిరెడ్డి మాట్లాడుతూ ఒంగోలులో టిడిపి నాయకుల ఆధిపత్య పోరులో భాగంగా టిడిపి శ్రేణులు వైయస్సార్ విగ్రహానికి తెలుగుదేశం జెండాలు కట్టడం హేయమైన చర్య అన్నారు. వైయస్సార్‌ని పేదలు దైవంలా చూస్తారని, పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని ఆరోగ్యశ్రీ ద్వారా అందించాలని, పేదలకు ఉన్నత విద్యను అందించేందుకు ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని తెచ్చారని, అటువంటి వ్యక్తి అంటే అందరికీ గౌరవం అని పేర్కొన్నారు. వైసీపీ కార్యకర్తలు టిడిపి కార్యాలయంపై, ఎన్టీఆర్ విగ్రహాలపై దాడులు చేస్తే ఊరుకుంటారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇప్పటికీ వైసిపి బలంగా ఉందన్నారు. అబద్ధాల హామీలతో, ఈవీఎంలను అడ్డుపెట్టుకొని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని ప్రజలు అనుకుంటున్నట్లు పేర్కొన్నారు. జగన్ 16 నెలలు జైలు జీవితం నుండి బయటకు వచ్చిన తర్వాత పార్టీని మరింత బలోపేతం చేసి అధికారంలోకి తెచ్చిన వ్యక్తి అన్నారు. మీడియా సమావేశంలో వైసిటి ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ చుండూరి రవిబాబు, బత్తుల బ్రహ్మానంద రెడ్డి, కటారి శంకర్, దుంపా రవణమ్మ, బొట్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

హైలక్స్ బ్లాక్ ఎడిషన్ పరిచయం చేసిన టీకేఎం

విశాలాంధ్ర-ఒంగోలు : టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) శుక్రవారం దేశంలో కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది, ఇది ఒడిదుడుకుల రోడ్లు, రోజువారీ నగర వినియోగానికి, ఆఫ్-రోడింగ్ అడ్వెంచర్ డ్రైవ్‌లకు బాగా సరిపోయే అద్భుతమైన జీవనశైలి యుటిలిటీ వాహనాన్ని కోరుకునే కస్టమర్ల కోరికలను తీర్చడానికి. అభివృద్ధి చెందుతున్న కస్టమర్ అంచనాలను కొనసాగించడానికి రూపొందించబడినది. కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్ దాని సంప్రదాయ దృఢత్వం, శక్తి పనితీరును నిలుపుకుంటూ దూకుడు మరియు అధునాతనమైన ఆల్-బ్లాక్ థీమ్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. హైలక్స్ బ్లాక్ ఎడిషన్ యొక్క హృదయంలో 2.8 లీటర్ల ఫోర్-సిలిండర్ టర్బో-డీజిల్ ఇంజిన్ ఉంది, ఇది 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ (500 ఎన్ఎం టార్క్)తో అందుబాటులో ఉంది. ఇది 4/4 డ్రైవ్‌ట్రెయిన్. టొయోటా యొక్క ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్, అధునాతన భద్రతా లక్షణాలు, అత్యుత్తమ-తరగతి సౌకర్యం హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను దాని విభాగంలో ప్రత్యేకంగా నిలిపాయి. టొయోటా హైలక్స్ చాలా కాలంగా మన్నిక మరియు పనితీరుకు చిహ్నంగా ఉంది హైలక్స్ బ్లాక్ ఎడిషన్ పరిచయంతో, మేము ఈ వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నాము" అని అన్నారు.

ఓర్పు, సహనం మహిళల ఆభరణాలు

విశాలాంధ్ర-ఒంగోలు : సమాజంలో సహనానికి, ఓర్పుకి పెట్టింది పేరు మహిళలేనని, ఏటువంటి మహిళలు ఎక్కడైతే పూజింప బడతారో, అక్కడ దేవతలు వర్ధిల్లుతారని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణంలో ముందస్తుగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్ర కేసరి యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముందుగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వి.సి ప్రొఫెసర్ మూర్తి, ప్రత్యేక అతిథిగా పాల్గొన్న స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఒంగోలు డి.ఐ.జి డాక్టర్ పుష్పలత, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు తదితరుల ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. వి.సి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధానంతరం బాధితులను, బాధిత కుటుంబాలను ఆదుకున్నది ఆనాటి రోజుల్లో మహిళలే అని ఆయన గుర్తు చేశారు. 1950 సంవత్సరం తర్వాత మహిళలకు అన్ని రంగాలలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు.నేడు స్త్రీలు సమానత్వం కోసం కృషి చేస్తున్నారని, నేటి సమాజంలో సగ భాగమైన మహిళలను గౌరవించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఆనాటి రోజుల్లో ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అనే నినాదంతో మహిళలు విద్యా విషయాల్లో ముందు వరుసలో వుండే వారని, అయితే నేడు ఇంటికి వెలుగు ఇల్లాలు అనే సామెత సమాజంలో గణనీయమైన ప్రాచుర్యాన్ని పొందినట్లు ఆయన అన్నారు.ప్రత్యేక అతిథిగా విచ్చేసిన స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఒంగోలు డి.ఐ.జి. డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ ఓర్పు, సహనం అనేవి రెండు కూడా మహిళలకు బాల్యంలోనే అమ్మ ద్వారా అలవడుతాయని, సదరు అమ్మ కూడా స్త్రీ మూర్తి కావడం సంతోషించ దగిన విషయమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలుకు చెందిన ఆయుష్ విభాగం వైద్యురాలు డాక్టర్ భ్రమరాంబ, సభాధ్యక్షుడు, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు, ప్రొఫెసర్ రాజ మోహన్ రావు పాల్గొన్నారు.

వెలిగొండ ప్రాజెక్ట్ ప్రభుత్వాలకు పట్టదా?

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్

విశాలాంధ్ర – కనిగిరి: స్థానిక దర్శి చెంచయ్య భవనం నందు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా రేపు మార్కాపురానికి విచ్చేస్తున్నటువంటి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్టును పర్యటించే కార్యక్రమాన్ని రద్దు చేసుకోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. వెలుగొండ ప్రాజెక్టును మేమే శంకుస్థాపన చేశాం, ఆ ప్రాజెక్టును మేము పూర్తి చేస్తామని చెప్పి ఎన్నికల్లో హామీ ఇచ్చినటువంటి నారా చంద్రబాబునాయుడు నిన్న జరిగినటువంటి బడ్జెట్లో కేవలం 390 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం చాలా శోచనీయమన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావడానికి 4 వేల కోట్ల రూపాయల నిధులు అవసరం ఉంటే కేవలం 390 కోట్ల రూపాయలతో బడ్జెట్ని ప్రవేశపెట్టడం వల్ల ఎటువంటి ఉపయోగం లేదన్నారు. చాలీచాలని విధంగా నిధులు కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేయాలంటే మరో 15 ఏళ్ల పడుతుందన్నారు. రేపు ముఖ్యమంత్రి చంద్రబాబు మార్కాపురం ప్రాంతాన్ని సందర్శిస్తున్నటువంటి సందర్భంగా మార్కాపురంను నూతన జిల్లాగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి దానికి సంబంధించిన ప్రక్రియని మొదలుపెట్టాలని సయ్యద్ యాసిన్ భారత కమ్యూనిస్టు పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

మాల్ ప్రాక్టీస్‌కి పాల్పడిదే కఠిన చర్యలు

- జిల్లా అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు.శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని అడిషనల్ ఎస్పీ స్వయంగా సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ మాల్ ప్రాక్టీస్ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని,పరీక్ష పూర్తయిన తరువాత సీల్ వేసిన సమాధాన పత్రాలను తగిన ఎస్కార్ట్‌తో సంబంధిత కార్యాలయాలకు చేర్చాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.విద్యార్థులను పరీక్షా కేంద్రాలలో విధులు నిర్వహించే అధికారులు సిబ్బందిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తున్నామన్నారు.సెల్ ఫోన్‌లు,స్మార్ట్,డిజిటల్ వాచ్‌లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు.

నేడు రేపల్లెలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - రేపల్లె : శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా రేపల్లె మెడికల్ అండ్ కల్చరల్ పంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రకార్ జైన్,జిల్లా అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్,రేపల్లె ఆర్డీఓ రామలక్ష్మి తదితర అధికారులతో కలిసి కార్యక్రమ ఏర్పాట్ల గురించి రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్‌తో చర్చించారు.ఈ కార్యక్రమానికి .రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,బాపట్ల జిల్లా ఇంచార్జ్ మంత్రి కొలుసు పార్థసారధి,బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి ముఖ్య అతిధులుగా పాల్గొంటున్నారని ఆర్డీఓ రామలక్ష్మి తెలిపారు.

10న మైత్రేయ ఆశ్రమంలో శివ కళ్యాణం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మండల పరిధిలోని గూడవల్లి మైత్రేయ ఆశ్రమంలో ఈ నెల 10వ తేదీన శివ కళ్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు ఆశ్రమ నిర్వాహకురాలు నిర్మలమ్మ తెలిపారు.శుక్రవారం ఆశ్రమ ప్రాంగణంలో ఆమె మాట్లాడుతూ శనివారం స్వామివారికి మంగళ స్నానం నిర్వహిస్తారని,ఆదివారం హోమ కార్యక్రమం రుత్వికుల సమక్షంలో నిర్వహించనున్నామని,సోమవారం శివ కళ్యాణం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ,అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

'పది'విద్యార్థులకు పెన్నులు,ఫ్యాడ్లు పంపిణీ

విశాలాంధ్ర - కర్లపాలెం : ఎస్.ఎస్ చిల్డ్రన్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గణపవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్రస్ట్ చైర్మన్ మిక్కిలి శ్యాంసన్ పరీక్ష పెన్నులు,ప్యాడ్స్, పెన్సిల్స్,స్కేల్స్ పంపిణీ చేశారు.పదో తరగతి విద్యార్థులు రానున్న పబ్లిక్ పరీక్షల్లో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి ఉపాధ్యాయులకి, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు విజయ్ భాస్కర్, ఏడుకొండలు, శ్రీనివాసరావు,ఆదినారాయణ,అజయ్ కుమార్, పూర్వ విద్యార్థులు, చల్లపల్లి రాఘవులు,ఏవైఎన్ కామేశ్వరరావు,నిజాంపట్నం యానాది పాల్గొన్నారు.

పురుగు మందుల వినియోగంలో అప్రమత్తం

వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పొలాలకు పురుగు మందులను వెదజల్లే క్రమంలో రైతులు అత్యంత జాగ్రత్త వహించాలని,వారు తప్పనిసరిగా వ్యక్తిగత భద్రతా వస్త్రాలను ధరించాలని,లేకుంటే ఆ మందుల విష ప్రభావం వలన తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూనరాణి అన్నారు.వ్యవసాయ కళాశాల కీటక శాస్త్ర విభాగంలో జరిగిన పురుగు మందుపుల వినియోగ పద్ధతులు వాటి సురక్షిత వాడకంపై నిర్వహించబడిన శిక్షణ శిబిరంలో ఆమె రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ పురుగు మందులను క్రమ పద్ధతిలో వినియోగిస్తే రైతు కుటుంబానికి భద్రత ఉంటుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులకు వ్యక్తిగత భద్రతా రక్షణ భద్రతా వస్త్రాలను ఒక కిట్టుగా రూపొందించి అందజేయడం జరుగుతుందని, పొలాల్లో పురుగు మందులను వెదజల్లేటప్పుడు ఈ వస్త్రాలను ప్రతి రైతు తప్పనిసరిగా ధరించి, ఆ విష ప్రభావం నుంచి తమను తాము కాపాడుకోవాలని కోరారు.ఎస్సీ,ఎస్టీ నిధుల వినియోగ సమన్వయకర్త డాక్టర్ కె.సుశీల మాట్లాడుతూ మన దేశంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన మృత్యువాతపడుతున్నారని,ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కీటకశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఎస్.ఆర్.కోటేశ్వరరావు పురుగు మందులు వాడే విధానంలోని పలు అంశాలను రైతులకు క్షుణ్ణంగా వివరించటమే కాక సురక్ష పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమ రిసోర్స్ పర్సన్ డాక్టర్ పి.సుధా జాకబ్ రైతులు పురుగు మందులను వాడే వివిధ రకాల పద్ధతులను వివరించారు. భాగంగా రైతులకు వ్యవసాయ క్షేత్రంలో భద్రతా వస్త్రాలను ధరించే విధానం,పురుగు మందుల పిచికారీ విధానాన్ని ప్రత్యక్షంగా చూపించి వారిలో చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలోమూలపాలెం,మచ్చావారిపాలెం,బాపట్ల గ్రామానికి చెందిన 35 మంది రైతులు పాల్గొని శిక్షణ పొందారు.రీచ్ ఎన్‌జిఓ ప్రతినిధులైన దివ్య,కీటక శాస్త్ర విభాగ ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి

విశాలాంధ్ర - రేపల్లె : 2021 సంవత్సరంలో రేపల్లె-అరవపల్లి ప్రధాన రహదారి విస్తరణ పనుల్లో భాగంగా స్థలాలు, ఇళ్లు పోగొట్టుకున్న వారికి ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని భారతీయజనతాపార్టీ రేపల్లె పట్టణ అధికార ప్రతినిధి పినపాల సత్యసాయిబాబు కోరారు.బాపట్ల బుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబును కలిసి బాధితుల తరపున వినతి పత్రాన్ని అందజేశారు.మొత్తం 93 మంది బాధితులకు ఇంతవరకు ఎటువంటి నష్టపరిహారం అందించలేదన్నారు.అలాగే పరిహారం కింద ప్రభుత్వం అందించే టిడిఆర్ బాండులు ఇంత వరకు మంజూరు చేయలేదని గుర్తు చేశారు.దీని వలన ఇల్లు,స్థలాలు పోగొట్టుకున్న బాధితులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.ఇల్లు వాకిలి పోగొట్టుకొని అద్దె ఇళ్లలో జీవనం కొనసాగిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.కొంత మంది ఇళ్లను ప్రొక్లెన్ల ద్వారా కూల్చివేత చేయడం జరిగిందన్నారు. వచ్చిన మట్టి సైతం ట్రాక్టర్ల ద్వారా తరలించి అమ్ముకున్నట్లు ఆరోపించారు. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలుమార్లు ఆయా కార్యాలయాలకు వెళ్లి వినతి పత్రాలు అందించామని గుర్తు చేశారు. అన్ని శాఖల మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు.దీనికి సంబంధించిన ఫైలు రేపల్లె మున్సిపాలిటీ ద్వారా డిటిసిపి, బౌడాలకు వచ్చి ఉన్నదని పేర్కొన్నారు.దీనిపై త్వరితగతిన బాధితులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు, బాపట్ల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మోర్ల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి

సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - రేపల్లె : ప్రస్తుతం ఆయా న్యాయస్థానాల పరిధిలో అమలవుతున్న పలు మహిళా చట్టాలు గురించి వాటి వలన కలిగే ప్రయోజనాలు మహిళలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టులో అంగన్‌వాడీ కార్యకర్తలకు సూపర్వైజర్లకు చట్టాలపై అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది.ఈ సందర్భంగా జడ్జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన అనేక చట్టాలు ఉన్నాయని,వాటి వలన కలుగుతున్న ప్రయోజనాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాల నిషేధ చట్టం, బాలికలపై అత్యాచారాల నిరోధక ఫోక్సో చట్టం గురించి,పిల్లలకు మహిళలకు ఉచిత న్యాయ సహాయం పొందేందుకు అమలు జరుపుతున్న చట్టాల గురించి న్యాయమూర్తి వివరించారు. న్యాయవాదులు కొండపల్లి శ్రీనివాసరావు, హరికుమార్, ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ శవజ్యోతి,పారా లీగల్ వాలంటీర్లు సిహెచ్ నాగమల్లేశ్వరరావు, ఆలామోషే, అంగన్వాడీ సూపర్‌వైజర్లు కార్యకర్తలు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మసీద్‌కు ఎయిర్ కండిషన్ బహుకరణ

విశాలాంధ్ర - రేపల్లె : రంజాన్ ఉపవాస నెల ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరులకు నమాజ్ సమయంలో మసీదులో చల్లటి వాతావరణం కల్పించేందుకు వీలుగా పట్టణంలోని రామకృష్ణయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్ఆర్ఐ ప్రముఖ వితరణశీలి కొత్తపల్లి శ్రీనాథ్ జామియా మసీదు కమిటీ సభ్యులకు శుక్రవారం ఎయిర్ కండిషన్‌ని బహూకరించారు.సుమారు రూ.50లు ఖరీదు చేసే ఎయిర్ కండిషన్‌ని బహుకరించిన ఎన్ఆర్ఐ శ్రీనాథ్‌ను మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ మొహుద్దీన్,మసీదు పెద్దలు ఘనంగా సత్కరించారు. ఎంతో ఉదార స్వభావంతో మసీదు కమిటీ పెద్దలు శ్రీనాథ్‌ను కలిసి మసీదులో ముస్లింలు నమాజ్ సమయంలో చల్లటి వాతావరణం కల్పించేందుకు ఎయిర్ కండిషన్‌ని ఇవ్వమని ఇటీవల శ్రీనాథ్‌ను కలిసి అడగడం జరిగింది.ఇందుకు స్పందించిన శ్రీనాథ్ ఎయిర్ కండిషన్‌ని ముస్లిం పెద్దలకు మసీదు కమిటీ ప్రతినిధులకు అందజేశారు.ఈ సందర్భంగా మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ మొహిద్దిన్ ఎన్ఆర్ఐ శ్రీనాథ్‌కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. రంజాన్ నెల ఉపవాస దీక్షలు ప్రారంభం అయిన సందర్భంగా ముస్లిం సోదరులకు ఆ అల్లా అనుగ్రహం ముస్లిం కుటుంబాలపై ఉండాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా కొత్తపల్లి శ్రీనాథ్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు వేములపల్లి కిషోర్ బాబు,పడమటి బాలాజీ,జామియా మసీద్ పెద్దలు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త కుటుంబానికి

సభ్యత్వమే భరోసా

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రతి తెలుగుదేశంపార్టీ కార్యకర్త కుటుంబానికి భరోసా కోసమే పార్టీ సభ్యతమని మండల టీడీపీ నాయకులు నల్లపునేని రంగయ్య చౌదరి కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారక రామా రావు,రాయపాటి సీతయ్య, కోయ సతీష్, కొరటాల వంశీకృష్ణ అన్నారు. యద్దనపూడి తెదేపా కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల టీడీపీ సభ్యత్వ నమోదు కార్డులను ఆయా గ్రామాల నాయకులకు అందజేశారు. తెదేపా కార్యకర్తల కుటుంబాలకు విపత్తు సమయాల్లో ఆర్థిక భరోసా కల్పించేందుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, ప్రధాన కార్యదర్శి లోకేశ్‌లు సభ్యత్వ నమోదుతో పాటు భీమా కల్పించడం అభినందనీయ మన్నారు. యద్దనపూడి తెదేపా కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సూచనలతో కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వజ్జా సుబ్బ రామయ్య,కర్లపూడి నారాయణస్వామి,సింగ్ చంద్రశేఖర్,దొడ్డ అప్పా రావు,దొడ్డ మహి శ్రీనివాస్, వంకాయలపాటి సుబ్బారావు,వరదబాబు, ఈరపునేని వాసు, దరువూరి వీరయ్యచౌదరి, సూరిశెట్టి శ్రీనివాస రావు,షేక్ బాజీ,కొండల రాయుడు,గండు వీర శంకర్రావు,గండు గోపికృష్ణ,నర్ర చంద్రశేఖరరావు,నిమ్మల సాంబశివరావు,పోపూరి హనుమంత రావు,పోపూరి సాంబశివరావు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుండి పి4 సర్వే

విశాలాంధ్ర - చీరాల రూరల్ : పబ్లిక్,ప్రైవేట్,పీపుల్ పార్టనర్ షిప్‌ల పి4 సర్వే చీరాల మండల పరిధిలోని 22 గ్రామ సచివాలయములలో శనివారం నుండి ప్రారంభం అవుతున్నదని చీరాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.శివ సుబ్రమణ్యం తెలిపారు.ప్రజలందరూ సిబ్బందికి సమాచారం అందించి సహకరించాల్సిందిగా కోరారు.

టైలరింగ్‌లో శిక్షణ : వెనుకబడిన తరగతుల కార్పొరేషన్‌కి సంబంధించి బేసిక్ టైలరింగ్ శిక్షణ కోసం ఆన్‌లైన్ అప్లికేషన్ ఓపెన్ అయివున్నదని ఎంపీడీఓ పి.శివ సుబ్రమణ్యం తెలిపారు.మండల పరిధిలోని ఆసక్తి కలవారు వారికి సంబంధించిన సచివాలయాలను సంప్రదించి ఆన్‌లైన్ దరఖాస్తు చేయించు కోవలసినదిగా కోరారు.

ఆదర్శ సమాజానికి మహిళలే వెన్నెముక:భవానీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఆదర్శ సమాజానికి మహిళలే వెన్నెముకగా నిలిచి అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని భారతీయ జనతాపార్టీ పట్టణ అధ్యక్షురాలు గుద్దంటి భవానీ అన్నారు.భాజపా చీరాల అసెంబ్లీ నియోజకవర్గ మహిళా మోర్చా ఆధ్వర్యంలో పేరాల ఆర్యవైశ్య కళ్యాణమండపంలో జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకురాళ్లు గుద్దంటి భవానీ,శ్రీదేవి, గీత,డాక్టర్ అపర్ణ,తెదేపా నాయకురాలు సుబ్బలక్ష్మి, జనసేన నాయకురాలు కారంపూడి పద్మిని,కాకర్ల వెంకటేశ్వరరావు,మేడికొండ భరణిరావు,అరవపల్లి కుమార్, శంకరశెట్టి నాగేశ్వరరావు, పింజల భరణిరావు, సర్విసెట్టి సుబ్బరామయ్య,బక్కా మనోహర్ రెడ్డి,మన్నవ సుజాత,సత్యవతి,మహేష్,అశోక్ పాల్గొన్నారు.

అపరాలకు ప్రభుత్వం మద్దతు ధర

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రాష్ట్ర ప్రభుత్వం అపరాలకు మద్దతు ధర ప్రకటించిందని ధర ప్రకారం ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందని జిల్లా మార్కెఫెడ్ మేనేజర్ కే.కరుణశ్రీ అన్నారు.శుక్రవారం ఆరుంబాక రైతు సేవా కేంద్రంలో ఆమె మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి రామకృష్ణ సూచనలతో మండలానికి రావడం జరిగిందన్నారు.ఆమె మాట్లాడుతూ జిల్లాలో 58 790 హెక్టార్లలో రైతులు అపరాలు సాగు చేశారన్నారు.అందులో ముఖ్యంగా సెనగలు 15,657 హెక్టార్లు,మినుములు 21109 హెక్టార్లు, పెసలు 7405 హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేసి ఉన్నారని ఆమె అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏపీ మార్కెఫెడ్,అయిన నాఫెడ్ తరపున జిల్లా నందు 2024 -25 సంవత్సరంలో రబీ సీజన్లో రైతులు పండించిన శనగలు మద్దతు ధర క్వింటా ఒక్కింటికి 5650, మినుములు 7400,పెసలు 8682 చొప్పున రైతు సేవా కేంద్రాలను ప్రథమ కొనుగోలు కేంద్రాలుగా గుర్తించి సొసైటీల ద్వారా అపరాలు కొనుగోలు చేయుటకు జిల్లా జాయింట్ కలెక్టర్ నిర్ణయించారన్నారు.కావున ఈ క్రాప్‌లో పంట నమోదు చేసుకున్న రైతులు తమ పంటలను కొనుగోలు కేంద్రాల వద్ద అమ్మదలిచిన ఎడల తమ సమీపంలో ఉన్న రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి తమ పేర్లను సిఎం యాప్‌లో నమోదు చేయించుకోవాలని తెలిపారు.మరిన్ని వివరాల కోసం గ్రామ వ్యవసాయ సహాయకులను కలుసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఏ. మహేష్ బాబు అన్నారు.

ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర - బల్లికురవ : విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడం వలన ఉజ్వల భవిష్యత్తు వారి సొంతమవుతుందని వలపర్ల ఎంఎస్ఆర్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ మానం హరిబాబు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని కొమ్మినేనివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు ఎస్ఎంఎస్ ఫౌండేషన్ వారు ప్యాడ్స్,పుస్తకాలు, పెన్నులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఫౌండేషన్ ఫౌండర్ సూరిబాబు,సురేష్,సూర్యం, బాషా,అంకమ్మరావు,రాము,టీమ్ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

పక్కా గృహాల నిర్మాణాలలో లక్ష్యాలను చేరుకోవాలి:కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం లక్ష్యాలను చేరుకోడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.గృహ నిర్మాణాలపై సంబంధిత శాఖ అధికారులతో శుక్రవారం ఆయన స్థానిక కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు.పక్కా గృహాల నిర్మాణ లక్ష్యాలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు.జిల్లాలోని పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో మొదటి త్రైమాసికంలో బాపట్ల జిల్లాకు 4,898 గృహాలు పూర్తి చేయాలని లక్ష్యం అన్నారు.ప్రస్తుతం 454 మాత్రమే పూర్తి చేయడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మండలాల వారి లక్ష్యాలలో 18 కంటే తక్కువ లక్ష్యాలను పూర్తిచేసిన ఇంజనీర్లకు చార్జ్ మెమోలు తయారు చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారిని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర్లు,ఈఇలు,డిఈలు,ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

స్వమిత్వ యోజన సర్వేపై శిక్షణ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : స్వమిత్వ యోజన సర్వే కార్యక్రమం క్రింద రేపల్లె డివిజన్ పరిధిలో 9 మండలాలు ఎంపిక కాబడ్డాయని డివిజనల్ పంచాయతీ అధికారి కేజి ఏ.శ్రీనివాసన్ తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలో ఎంపిక కాబడిన గ్రామపంచాయతీలకు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు డ్రోన్ పై రోవర్ గ్రామంలోని ప్రతి ఇంటికి,ఖాళీ స్థలాలకు సరిహద్దులు గుర్తించడం,యాజమాన్య గుర్తింపు కార్డులు జారీ మొదలైన అంశాలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరుగుతుందని సంబంధిత అధికారులు అదరూ తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు.

నేషనల్ షూటింగ్ బాల్ పోటీల్లో సత్తా చాటిన విజయ్ కృష్ణ

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల శ్రీచైతన్య పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఊరిబిండి విజయ్ కృష్ణ ఈనెల 1 నుండి 3 వరకు నల్గొండ జిల్లా ఎన్జీ కాలేజీలో జరిగిన నల్లావ సౌత్ జోన్ నేషనల్ షూటింగ్ బాల్ పోటీల్లో సత్తాచాటాడు.ఆంధ్రప్రదేశ్ తరఫున జూనియర్స్ విభాగంలో పాల్గొని బంగారు పతకం సాధించాడు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.విజయ మాధురి విద్యార్థి విజయ్ కృష్ణ ను మెడలు సర్టిఫికెట్‌తో అభినందించారు. పాఠశాలలోనే ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు విజయ్ కృష్ణకు అభినందనలు తెలియజేశారు.

బాపట్ల వ్యవసాయ కళాశాలలో శిక్షణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వ్యవసాయ అనుబంధ రంగాలలో అనేక వ్యాపార అవకాశాలున్నాయని,వాటిపట్ల వ్యవసాయ విద్యార్థులు అవగాహన పెంపొందించుకుని సాగితే తమ కాళ్ళ మీద తాము నిలబడేందుకు ఒక చక్కని మార్గం లభిస్తుందని యాజలి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ ఇక్కుర్తి లక్ష్మీ నరసింహా తెలిపారు.బాపట్ల వ్యవసాయ కళాశాలలోని విస్తరణ విభాగంలో షెడ్యూల్ ట్రైబల్ విద్యార్థుల కొరకు ఎంట్రప్రెన్యూరియల్ డెవలప్మెంట్ అంశంపై నిర్వహించబడిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విశాలమైన భూభాగం గల భారతదేశంలో 6 లక్షల గ్రామాలు ఉన్నాయని,ప్రతి గ్రామంలో కనీసం రూ.50 కోట్ల వ్యాపారం జరుగుతుందని వివరించారు.గ్రామ స్థాయిలో గల ఈ అవకాశాలను యువత అందిపుచ్చు కుంటే నిరుద్యోగ సమస్య తీర్చడమే కాక వాణిజ్య వేత్తలుగా ఎదిగే అద్భుత అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ విభాగం అధిపతి డాక్టర్ సురేష్ కుమార్,ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి,ఎస్సీ,ఎస్టీ సెల్ విభాగ ఇన్చార్జ్ ప్రొఫెసర్ డాక్టర్ సుశీల,డాక్టర్ లలిత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-కొల్లూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కొల్లూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. కొల్లూరు పీహెచ్‌సి వైద్యాధికారిణి వి. కావ్యతేజ ఎస్‌బీఐ మహిళా ఖాతాదారులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో 66 మంది మహిళలకు పలు ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారిణి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ ఆర్. రమేష్, వైద్య సిబ్బంది విజయలక్ష్మి, పి. శ్రీనివాసరావు, సీహెచ్. జ్యోతి, కేఎం. జోస్ఫిన్, ఆశా కార్యకర్తలు పార్వతి, నాగజ్యోతి, వి. సుబ్బమ్మ పాల్గొన్నారు.

బ్యాంకు డిపాజిట్లపై అవగాహన సదస్సు

-బ్యాంక్ ఆఫీసర్ శివరామకృష్ణ

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని వెలుగు ఆఫీస్ నందు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎవేర్నెస్ ఫండ్ ఆర్థిక సహాయంతో అవార్డు స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహనా సదస్సు శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో జయమణి మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు రిజర్వ్ బ్యాంకు వారికి అవార్డు సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఫీల్డ్ ఆఫీసర్ శివరామకృష్ణ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలో లావాదేవీలు సక్రమంగా జరపాలని నామినేషన్ కచ్చితంగా చేయించుకోవాలని పేర్కొన్నారు. అలాగే మండల సమైక్య అధ్యక్షురాలు మాట్లాడుతూ పొదుపు గ్రూపు మహిళలందరూ కచ్చితంగా సామాజిక భద్రత పథకాలలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శివరామకృష్ణ, ఏఎస్ఐ సీనా రెడ్డి, మండల సమైక్య అధ్యక్షురాలు రసూల్ బి , ఐసిడిఎస్ సూపర్వైజర్ రిజ్వాన, కిషోర్, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ సుధాకర్, ఎఫ్ ఎల్ సి కౌన్స్ లర్ సూర్య ప్రకాష్, అవార్డు సంస్థ డైరెక్టర్ రమణయ్య జాషువా, మదన్, పీటర్, నాగమణి, అశోక్, స్వాంతన సంస్థ డైరెక్టర్ జె కుమార్ , గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పెద్దవరం గ్రామంలో ఎఫర్ట్ వారి ఆధ్వర్యంలో పెద్దవరం బయ్యవరం గ్రామ మహిళలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలను ఉద్దేశించి మహిళా దినోత్సవం యొక్క ఉద్దేశ్యమే మహిళలు బాలికలు ఇద్దరు సమానత్వం సాధించగలగాలని వారికున్నటువంటి హక్కులను పొందాలని, దేశంలో పండుగ జరుపుకోవడానికి ఒక్కరోజు ఉన్నట్లే ఈ నెల 8న వివిధ రంగాలలో మహిళలు సాధించిన విజయాలను గుర్తించి పండుగ చేసుకోవటం కనుక కుటుంబాలలో అమ్మాయిలకు లింగ సమానత్వమును నేర్పించి సామాజికంగా ఆర్థికంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫర్ట్ సంస్థ టీం జెస్సి గ్లోరీ గ్రామ సర్పంచ్ అంగన్వాడీలు ఆశా వర్కర్లు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

మహిళా సిబ్బందికి సన్మానం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా మండలంలోని మద్దిరాలపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మహిళా సిబ్బందిని సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయిని కవిత అధ్యక్షతన హెచ్ఎం యూ.రామారావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గ్రామసర్పంచ్ అనిత, చేకూరపాడు హెచ్ఎం బి. అనిత, ఎంఈవో-1 రవికుమార్, ఎంఈవో-2 ఈవీ రమణయ్య తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్న భోజన పథకం సిబ్బంది రాములు, రమాదేవి, మరియమ్మ, అంగన్వాడీ సిబ్బంది హైమావతి, లలితమ్మ, విజయమ్మ, చంద్రమ్మ, రజనీకుమారిలను అతిథులు శాలువాలతో సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులు, అల్లాభక్షు, రవీంద్ర పాల్గొన్నారు.

మోటుపల్లిని పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం

కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : మోటుపల్లి ప్రాచీన ప్రాశస్త్యాన్ని వెలుగులోకి తెస్తూ పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. మోటుపల్లి గ్రామం,మ్యూజియం నిర్మాణం,వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికమిటీ సమావేశం స్థానిక కలెక్టర్ ఛాంబర్లో శుక్రవారం జరిగింది.కాకతీయులనాటి అభయ శాసనాలను తెలుగులో అనువదిస్తున్నామన్నారు. ఇప్పటికే పురావస్తు శాఖ పరిశోధకులు, శాసనాల పరిశోధకుల ద్వారా ఆ ప్రక్రియ ప్రారంభమైందన్నారు.మూడు శాసనాలలోని తాత్పర్యం ప్రజలందరికీ అర్థమయ్యేలా సాధారణ తెలుగు భాషలోకి అనువదిస్తూ రాళ్లపై చెక్కిస్తున్నామన్నారు.ప్రాచీన కాలం నాటి ఓడరేవు,సముద్రంపై జరిగే వర్తకం,వాటి వివరాలను ప్రజల ముందుకు తీసుకురావడమే లక్ష్యం అన్నారు.ప్రాచీన వైభవం తెచ్చేలా ఆలయం అభివృద్ధి చేస్తామన్నారు.కోదండరామ దేవాలయానికి సమీపంలోని 5.8 ఎకరాల భూమిని ఆలయానికి కేటాయించాలన్నారు.ఆ భూమికి సంబంధించిన దస్త్రాలు,వివరాలను సిసిఎల్ఏకు నివేదించాలన్నారు.ప్రస్తుతం ఆక్రమణలో ఉన్న ఆ భూమిని ఆక్రమణల నుండి వేరు చేయాలన్నారు. చినగంజాం మండలంలోని ఆ గ్రామంలో తుపాను షెల్టర్ ఎదురుగా ఉన్న 4.5 ఎకరాల ఖాళీ భూమిని విచారించాలన్నారు.సమీపంలోని 10.9 ఎకరాల భూమిని కోదండ రామ స్వామి దేవాలయానికి కేటాయించే అంశంపై దృష్టి సారించాలన్నారు.వంద ఎకరాల పరిధిలోని బయోడైవర్సిటీ భూమిని పరిశీలించాలన్నారు.కాకతీయులు,చోళ రాజుల నాటి శాసనాలు, పంచలోహాలను చిన్నగంజాంలోనే భద్రపరచడానికి మ్యూజియం నిర్మించాల్సి ఉందని తెలిపారు.మ్యూజియం నిర్మాణంపై పురావస్తు శాఖకు సమగ్ర నివేదిక తతోపాటు లేఖ పంపాలని అధికారులను ఆదేశించారు.ఈ ప్రాంతానికి చెందిన ప్రాచీన సంపద ప్రస్తుతం హైదరాబాద్ మ్యూజియం, చెన్నై మ్యూజియం,విజయవాడ మ్యూజియంలో ఉందన్నారు.వాటిని తెప్పించడానికి దస్త్రాలను సిద్ధం చేయాలన్నారు. ఎంతో ప్రాచుర్యం పొందిన విలువైన విగ్రహాలు పొరుగు రాష్ట్రాల నుంచి మన రాష్ట్రంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాచీన కాలం నాటి బుద్ధుని విగ్రహాన్ని భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన మార్గనిర్దేశం చేశారు.జిల్లాస్థాయి కమిటీలో చర్చించిన అంశాలలో పురోగతి కనిపించేలా అధికారులు వేగంగా పనులు ప్రారంభించాలని ఆయన ఆదేశించారు.వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధితో మోటుపల్లి మరింత ప్రాచుర్యం పొందనుందన్నారు. పురావస్తు శాఖ అధికారుల సహకారంతో మ్యూజియం ఏర్పాటుపై కమిటీలోని అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సూర్యప్రకాశరావు, శాసనాల పరిశోధకులు డాక్టర్ బి.రమేష్ చంద్ర బాబు,ఫోరం ఫర్ బెటర్ బాపట్ల సంస్థ అధ్యక్షులు డాక్టర్ పిసి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఒంగోలు: ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జరగబోయే జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఆపార్టీ కార్పొరేటర్లు, నాయకులు,పార్టీ వీర మహిళలు ఒంగోలులో పిలుపునిచ్చారు.శుక్రవారం ఒంగోలు లోని మాజీ మంత్రి జనసేన పార్టీ సీనియర్ నాయకులు బాలినేని కార్యాలయంలో పార్టీ ప్లీనరి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఒంగోలు నగర అధ్యక్షులు, 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ మాట్లాడుతూ తొలుత అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. గత పుష్కర కాలం నుంచి జనసేన పార్టీ ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని నేడు విజయ తీరాలకు చేరిందని ఆనందం వ్యక్తం చేశారు. మా ఆధి నాయకులు పవన్ కళ్యాణ్ తో ఎంతో మంది కలిసి ప్రయాణం చేశారని, అయితే కొందరు మధ్యలో ఆగిపోయారని, కొందరు వచ్చారని పేర్కొన్నారు. ఈ నెల 14 వ తేది పీఠాపురంలో పార్టీ ఆవిర్భావ సభ జరుగుతుందని తెలిపారు. జిల్లా నుంచి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు, పవన్ కళ్యాణ్ అభిమానులు తరలిరావాలని పిలుపు నిచ్చారు. పార్టీ నాయకులు బాలినేని సారధ్యంలో జిల్లా నలుమూలల నుంచి భారీగా ప్లీనరి కి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ వెలనాటి మాదవరావు, కార్పొరేటర్లు ఈదర వెంకట సురేష్ బాబు,యనమదల నాగరాజు, నీలంరాజు సరోజ, తాడి కృష్ణలత, గోపాలరెడ్డి,గోలి లక్ష్మి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, నరహరి సాంబయ్య,పోకల నరేంద్ర, గంధం నరేష్,భూపతి రమేష్,పోకల వేణు, శేషగిరి,పోకల హనుమంతరావు,గోలి తిరుపతిరావు, నాగేశ్వరరావు,రాఘవ, అజీజ్, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరం హాలు నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా వివి రమణరావు అధ్యక్షతన ముఖ్య అతిథులుగా దర్శి జోనల్ చైర్మన్ రామాంజనేయులు హాజరయ్యారు. అనంతరం ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ తహసీల్దార్ గద్దల రజిని కుమారి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి లత శ్రీ రాఘవేంద్ర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె అన్నపూర్ణ శాంతి కేజీబీవీ ప్రత్యేక అధికారి పద్మ విశ్రాంతి ప్రధానోపాధ్యాయురాలు నక్క విజయ కుమారి లైబ్రరీ యెన్ సుమతి మహిళా కానిస్టేబుల్ మూజిబిన్ కన్యకాపర మహిళా మండలి అధ్యక్షురాలు పువ్వాడ సుజాత పొట్లపాడుకు చెందిన శెట్టిపల్లి ఎల్లమ్మలను ఈ 10 మంది మహిళలను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ బి రామారావు లైన్స్‌క్లబ్ అధ్యక్షులు వివి రమణరావు ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ డైరెక్టర్లు సూర్య నాసరయ్య గుప్తా వంకాయలపాటి శ్రీనివాసరావు ఇందూరి వెంకట నర్సిరెడ్డి గ్రంధి జిల్లా అల్లూరి నాగరాజు పోలేపల్లి లక్ష్మీనారాయణ కొప్పురావు చిన్న బుజ్జి నాగేంద్రబాబు మహిళా మణులు పాల్గొన్నారు.

గుడ్డ సంచులు వాడండి
పర్యావరణాన్ని కాపాడండి

విశాలాంధ్ర-పామూరు : గుడ్డ సంచులను వాడి పర్యావరణాన్ని కాపాడాలని మానవత సంస్థ సభ్యులు తోట రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జి ప్రధాన ఉపాధ్యాయులు భోగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 550 మంది విద్యార్థులకు గుడ్డ సంచులను దాత తోట రమేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వలన పర్యావరణం కలుషితం అయి మానవ మనుగడకు ముప్పు ఏర్పాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్, జమ్ముల శ్రీనివాసులు, తూడెద్ది వెంకటేశ్వర రావు, జి సురేంద్ర,వేణుగోపాల్, సిహెచ్ సుధాకర్, సిహెచ్ బసవేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

దోర్నాల వైసీపీ కన్వీనర్గా రమణారెడ్డి

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో, యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆశీస్సులతో దోర్నాల మండల కన్వీనర్గా గంటా వెంకట రమణారెడ్డిని రెండోసారి కేంద్ర పార్టీ కార్యాలయం నియమించడంతో దోర్నాలలో వైసీపీ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్గా ఎంపికైన గంటా వెంకట రమణారెడ్డికీ, వైసీపీ నాయకులు కార్యకర్తలు, శాలువాలు పూలమాలలు వేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు స్థానిక విగ్రహం ఎదుట టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గంటా వెంకటరమణారెడ్డికి కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యుత్ చార్జీలు పెంచం

- గత ఐదేళ్లలో విద్యుత్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం విచ్ఛిన్నం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - అద్దంకి : వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని విద్యుత్ వ్యవస్థ సర్వనాశనం అయ్యిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో కూడా విద్యుత్ చార్జీలను పెంచబోదని మరొకసారి సభా ముఖంగా స్పష్టం చేశారు.శుక్రవారం అసెంబ్లీలో వైసీపీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ చార్జీలను వైసీపీ నాయకులే పెంచి,వాటిపై వాళ్లే ధర్నాలు చేసి,సభలో ఏమీ తెలియనట్టు ప్రశ్నలు అడుగుతున్నారని మండిపడ్డారు.ఇదొక వింత సాంప్రదాయమని పేర్కొన్నారు.వారం రోజులు తిరగక ముందే మండలిలో అడిగిన ప్రశ్నలే మళ్లీ అసెంబ్లీలో అడిగి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చూస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యంతో వైసీపీ సభ్యులు సభకు రాకపోయినా సరే ప్రభుత్వం తరపు నుంచి బాధ్యతాయుతంగా సభ్యులు అడిగిన ప్రతీ ప్రశ్నకు సమాధానం ఇస్తున్నామని తెలిపారు. 2022-23,2023-24 ఏడాదికి గాను వైసీపీ ప్రభుత్వం ప్రజలపై రూ.15 వేల కోట్లు భారం మోపిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.గతంలో 2014-19 వరకు మా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదన్న విషయాన్ని గుర్తు చేశారు.నాడు తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయేనాటికి మిగులు విద్యుత్‌తో రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వానికి అప్పగించామని చెప్పారు.గత ఐదేళ్లలో విద్యుత్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం విచ్ఛిన్నం చేసిందని స్పష్టం చేశారు.జగన్ అనాలోచిత చర్యలతో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని వైసీపీ నాయకులపై మండిపడ్డారు.గత టీడీపీ హయాంలో 8 గిగావాట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేసిన విషయాన్ని సభలో ప్రస్తావించారు.అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లు చేసిన వైసీపీ ప్రభుత్వం వేల కోట్లు దోపిడీ చేశారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యుత్ కొనుగోళ్లు భారీగా తగ్గాయని మంత్రి తెలిపారు.గత ప్రభుత్వం ఏపీ జెన్కో ను నిర్వీర్యం చేసిందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జెన్ కో నుంచి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ విద్యుత్ కొనుగోళ్లు తగ్గించినట్లు మంత్రి స్పష్టం చేశారు.

పీ4 సర్వే సమగ్రంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - పర్చూరు : ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మండలం లోని గ్రామాల్లో పీ4 సర్వే(పబ్లిక్, ప్రైవేట్,పీపుల్,పార్టిసిపేషన్)ను నిర్వహించాలని ఎంపీడీవో ప్రద్యుమ్న కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక వెలుగు సమావేశం హాలులో సర్వే నిర్వహణపై పంచాయతీల కార్యదర్శుల కు,సచివాలయాల ఉద్యోగులకు ప్రత్యేక అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు.ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న పేదలలో అత్యంత పేదరికంలో ఉన్న 20శాతం మందిని గుర్తించి వారికి ఆర్థిక ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం పీ4 సర్వేను చేపట్టడం జరిగిందన్నారు. నేటి నుండి సర్వేన ప్రారంభించాలన్నారు.సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలన్నారు. ఈవోపీఆర్డి కొసనా సత్యనారాయణ మాట్లాడుతూ సర్వేలు పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. సిబ్బంది హాజరను పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహణ

విశాలాంధ్ర - చీరాల : పోటీ ప్రపంచంలో పట్టుదల కృషి ఉంటే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని గీత సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ వలివేటి మురళీ కృష్ణ అన్నారు.మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ కళాశాలలో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాల్లో మహిళలు రాణించాలన్నారు. పట్టుదల,నిర్దిష్ట ప్రణాళిక,అంకిత భావంతో శ్రమిస్తే విజయం మీ సొంతమౌతుందన్నారు.అనంతరం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమానికి నాగ విరభద్రాచారి అధ్యక్షత వహించగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నీలా కుమారి,కళాశాల ప్రిన్సిపాల్ మురళీ,ఏకాంబరేశ్వర బాబు,బత్తుల బ్రహ్మారెడ్డి, వడలి రాధాకృష్ణ,గుత్తి శివకుమార్,మద్దు బదరీ నారాయణ, హరిహరరావు, కళాశాల సిబ్బంది,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

బీసీలు ఆదరణ-3 సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర - యద్దనపూడి : బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం కులవృత్తిదారులకు ఆదరణ-3 ద్వారా వృత్తి పరమైన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ ఎంపీడీవో పిటివి కృష్ణ అన్నారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో కుల వృత్తి సంఘాలు,నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిదారులకు ఆధునిక పనిముట్లు నాణ్యత పరంగా మంచి కంపెనీల ఏజన్సీల ద్వారా ఈ వృత్తిదారులకు ఏ పనిముట్లు అవసరం,బీసీ కార్పొరేషన్ లోన్స్ గురించి వివరించారు.ఆదరణ పథకంను గత ప్రభుత్వం నిలిపివేయగా ఇప్పుడు కూటమి ప్రభుత్వం మళ్ళీ తీసుకొని వచ్చి.లబ్ధిదారులు ఎంపిక,ఏఏ వస్తువులు వాటి వివరాలు,2 లక్షలు నుండి 5 లక్షలు వరకు లోన్స్, 50 శాతం సబ్సిడీపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు నల్లపునేని రంగయ్య చౌదరి,కనపర్తి నాగేశ్వరరావు గుదే తారక రామారావు,రాయపాటి సీతయ్య,కొరటాల వంశీకృష్ణ,కోయ సతీష్,వజ్జా సుబ్బరామయ్య,కర్లపూడి నారాయణస్వామి,సింగ్ చంద్రశేఖర్, వంకాయలపాటి సుబ్బారావు,వరదబాబు,ఈరపనేని వాసు,డి.వీరయ్య చౌదరి,సూరిశెట్టి శ్రీనివాసరావు,షేక్ బాజీ,కొండల రాయుడు,నిమ్మల సాంబశివరావు,పోపూరి హనుమంత రావు,పోపూరి సాంబశివరావు,నర్రా చంద్రశేఖర్‌రావు, జి.సుధీర్,సాదినేని రంగారావు,బట్టు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

- బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. నర్సాయపాలెంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల అభివృద్ధిపై అనుబంధ శాఖల అధికారులతో శుక్రవారం ఆయన స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు.విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనభ్యసించే అవకాశాలను అధికారులు కల్పించాలని చెప్పారు. నర్సాయపాలెంలోని పమిడి అంకమ్మ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 350 మంది విద్యార్థులు విద్యానభ్యశిస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు మరుగుదొడ్లు లేక విద్యార్థులు సామాజిక అవసరాలతో ఇబ్బందులు పడుతు న్నారన్నారు.యుద్ధ ప్రాతిపదికన ఆ పాఠశాలలో రూ.3.5 లక్షలతో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు.

అలాగే 24 మరుగుదొడ్లు నిర్మించేలా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్‌కు దస్త్రం పంపాలని ఆదేశించారు.మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా పాఠశాలకు వంటగది, విద్యార్థుల కోసం భోజనశాల ఏర్పాటు చేయాలన్నారు.క్రీడా మైదానాన్ని చదును చేయడానికి స్వచ్ఛంద సంస్థలు,లేదా దాతల సహకారం తీసుకోవాలన్నారు.ఆ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు.

ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ అనంతరాజు,సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి నాగిరెడ్డి, పంచాయతీ రాజ్ ఇంచార్జ్ ఎస్ఈ గౌడిపేరి రతన్ బాబు,పాఠశాల ప్రధానా చార్యులు పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్, క్యాన్సర్‌పై అవగాహన

విశాలాంధ్ర-పామూరు రూరల్ : ప్రజలందరూ ఫ్లోరోసిస్ మరియు క్యాన్సర్ పైన అవగాహన ఉండాలని డాక్టర్ వి అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక రెండు, నాలుగు సచివాలయల పరిధిలో నిర్వహిస్తున్న సర్వే ను పరిశీలించడం జరిగింది. అనంతరం మండలంలోని తిరగలదిన్నె గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నందు ఫ్లోరోసిస్ మరియు క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ రుబీనా, ఆరోగ్య విస్తరణ అధికారులు ఎన్ బ్రహ్మానందం, పి శ్రీధర్ , కే అంజిరెడ్డి, ఎంఎల్ హెచ్పిఎస్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.